# పెద్దలకు



# మాత్రమే

## గంటి రమాదేవి

# హొయలు

**రా**మనాథానికి సేల్స్ ఆఫీసర్గా ప్రమోషన్ వచ్చింది.

'మెహఫిల్' బార్ అండ్ రెస్టారెంట్‌లో గ్రాండ్ పార్టీ ఇచ్చాడు ఫ్రెండ్స్‌కు.

ఈ టైములో మిగిలిన వాళ్ళు లక్ష్మణ్‌ని ఆట పట్టిస్తూ వుంటారు

"ఆకుచాటు పిందే— బొమ్మ చాటు లక్ష్మణ్!

వాడి పంటికి దగ్గర చిట్టూ గడ్డీ— వాడి కంటికి దూరం గ్లాసూ, బుడ్డీ—

లక్ష్మణ్‌ను హేళనచేస్తూ ఆనందించే టైము పండుతూ వున్న సమయంలో రామనాథం లక్ష్మణ్‌ను బయటకు తీసుకువచ్చాడు.

"ఎక్స్క్యూజ్‌మీ రా!" అని చేతులు పట్టుకున్నాడు.

"ఫర్వాలేదురా! ఇది ఎప్పుడూ వుండేది కదా!"

"అది కాదు లక్ష్మణ్! నాకు ప్రమోషన్ వచ్చిందని సంతోషం లేదు— ఏడుపుగా వుంది—" రామనాథం అన్నాడు.

"పార్టీకి ఎక్కువ ఖర్చవుతుందనా! మూడునాలుగు నెలల నీ ఎక్స్‌ట్రా జీతం"

"అది కాదు— అంతకంటే ముఖ్యమైన విషయం. శారద విషయం"

శారద రామనాథం భార్య—

లక్ష్మణ్ స్మృతి పథంలో శారద ఒక్కసారి వచ్చి నిలబడింది.

పట్టుచీరెలో నిండుగా వుండే శారద అమాయకంగా వుండే శారద విషయంలో వర్రీ అవుతున్నట్టున్నాడు రామనాథం. పాపం వంటరిగా వుండాలి కదా!

"ఏమైంది?"

రామనాథం భోరుమన్నాడు.

"శారద నేను లేనప్పుడు... ఒరే! నువ్వే ఒక కన్నేసి వుంచాలి. నువ్వు చాలా మంచివాడివిరా. నీ పేరు లక్ష్మణ్. రాముడు తమ్ముడివిరా నువ్వు. చాలా ప్రిన్స్‌పుల్డ్ కదరా నువ్వు. నిజాయితీగల బ్రహ్మచారివి. నువ్వే దారి చూపించాలి. ఈ ప్రమోషన్ నాకొద్దురా. వెయ్యిరూపాయలు వస్తాయని వప్పుకున్నానురా. నేను పిచ్చిగా మాట్లాడుతున్నానా—"

లక్ష్మణ్‌కి ఒక్క ముక్క అర్థం కాలేదు.

"నువ్వనేదేమిటి?"

"నిజం— ఆ అమాయకమైన కాటుక కళ్ళ వెనుక మెరుపువుంది. మెరుపులో తళుక్కున మెరిసే 'మిస్'చీఫ్ వుంది. పట్టుచీర లోపల స్లీమ్ వుంది. ముడిచే పువ్వుల్లో సువాసన కన్నా ఉత్తేజం వుంది... నువ్వు నాకు ఆత్మీయుడివి కదరా— అందుకే ఏ మొగుడు వెధవా పరాయి మగాడికి చెప్పనిది నేను నీకు చెబుతున్నాను. మా ఇంటికి ఎదురుగా వున్నార్రా నలుగురు యూనివర్సిటీ కుర్రాళ్ళు. నాకు వాళ్ళమీద అనుమానంగా వుంది...

లక్ష్మణ్ విరాగ్గా అన్నాడు. "నువ్వు బాగా తాగావు. నీ మొహం మండ. శారద నాకూ తెలుసు. ఎందుకురా అభాండాలు వేస్తావు?"

రామనాథం అదోరకంగా నవ్వి అన్నాడు.

"నేను తాగానురా! అందుకే ధైర్యంగా చెబుతున్నాను"

"ఆ స్టూడెంట్స్‌కు వార్నింగ్ ఇవ్వచ్చు కదా!..."

"అమ్మో! అందులో ఒకడు హోలీఫీల్డు, ఇంకోడు కూపర్, మరొకడు మహమ్మదాలి, నాలుగోవాడు మైక్ టైసన్"

"అంటే అందరూ బాక్సర్లా?"

"అవును. నాలాటి వాళ్ళు నలుగురు వచ్చినా ఒక్కడు చాలు..

"అయినా శారద అలాంటిదని నాకు నమ్మకం కుదరడంలేదు" లక్ష్మణ్ నమ్మశక్యం కానట్టు చూశాడు.

"శారదను దగ్గరనుంచి చూస్తే ఆమాట అనవు... సిగ్గువిడిచి అడుగుతున్నా. దాని మీద ఒక కన్నువేసి వుంచు..."

రామనాథాన్ని అసహనంగా, అసహ్యంగా చూసి లక్ష్మణ్ అన్నాడు.

"దగ్గరగా చూస్తా. నువ్వు చెప్పినది తప్పయితే మొదటిసారిగా. తాగి నిన్ను చితకతంతా..."

"చూడు—"

"తన్నులు తినడానికి సిద్ధంగా

## సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరై పోతాయి.

ఆ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు**

వుండు''

* * *

రామనాథం టూర్ మీద వెళ్ళిపోయాడు మర్నాడుదయమే. లక్ష్మణ్ శారదను క్లోజ్‌గా చూడాలని ఆ సాయంత్రం ఇంటికి వెళ్ళాడు.

తలుపు తెరిచి శారద నవ్వుతూ లక్ష్మణ్‌ను ఆహ్వానించింది. లోపలకు వెళుతూ, బాక్సర్ స్టూడెంట్లు గదివైపు చూసాడు. నిశ్శబ్దంగా వుంది. ఎవరూలేరు.

లక్ష్మణ్ గదంతా చూశాడు. డ్రాయింగ్ రూం శుభ్రంగా వుంది. ఒక మూల సిల్క్ చీరల మూట, వేనేత గుడ్డలో కట్టివున్నాయి.

శారద ప్లేటులో టిఫినూ, కాఫీ తెచ్చి లక్ష్మణ్ ఎదురుగా పెట్టింది.

''మిమ్మల్ని చాలాసార్లు చూసాను. ఇంత దగ్గరగా ఇప్పుడే చూసా.. అంది శారద.

కాఫీ తాగుతున్న లక్ష్మణ్‌కు పొలమారింది. దగ్గరగా అన్నమాట అహోరకంగా వినిపించింది.

అప్రయత్నంగా తలెత్తిచూసాడు. పసిడి రంగులో వున్న శారద ముఖంలో సహజమైన నవ్వు. ఎర్రటి పళ్ళ రంగు పెదాల వెనుక, స్ఫటిక లాంటి తెల్లటి పళ్ళు. చేపకళ్ళాంటి కళ్ళకు బోర్డర్‌లా సన్నటి కాటుక రేఖ.

అన్నిటికన్నా ముఖ్యంగా ఆ కళ్ళలో మెరిసిన 'మిస్' ఛీప్ రామనాథం అన్నమాట చటుక్కున గుర్తుకువచ్చింది.

''ప్రక్కింట్లో వున్నా మనం ఎప్పుడూ కలవలేదు. మీ ఆవిడను నాకు పరిచయం చెయ్యరూ... తడబడుతూ అన్నాడు లక్ష్మణ్.

''నాకింకా పెళ్ళికాలేదు....''

శారద ఫక్కున నవ్వి అంది- ''బాచిలర్! నేనేమో అనుకున్నాను ఊర్మిళను పధ్నాలుగేళ్ళు వదిలేసిన లక్ష్మణుడనుకున్నాను...''

కొరడాతో కొట్టినట్టు ఉలిక్కిపడ్డాడు.

రామనాథం చెప్పింది తప్పు— కొంతవరకు. శారద కళ్ళలో మిస్‌ఛీప్ ఒకటే కాదు 'కన్నింగ్' కూడా వుంది. పట్టుచీరె వెనకాల ''ఫ్లేము''కాదు కాగే 'లావా' వుంది. ఉత్తేజం మల్లెల్లో లేదు. ఆమె సామీప్యంలోవుంది.

కాఫీ తాగడం పూర్తిచేసిన లక్ష్మణ్ మాట మార్చాలని మూలగా వున్న మూట చూసి అన్నాడు.

''సిల్కు చీరలా?''

''కాదు పట్టుచీరలు... కావాలా?...''

''అబ్బే... నాకెందుకు? వ్యాపారం చేస్తారా?''

''సేల్స్ ఆఫీసర్ భార్యను కదా... అన్నట్టు మీకు పాను, సిగరెట్టు అలవాటుందా...''

''లేదు...''

''కాఫీ అయిన తర్వాత మావారికి ఇవి తప్పక కావాలి. అందుకే అడిగాను. మీ 'బాడీ' చూసి అనుకున్నాను. మీకేమీ పాడు అలవాట్లు లేవని. నాకు అందమైన 'బాడీ' అంటే ఇష్టం...

లక్ష్మణ్ అదిరిపడ్డాడు.

శారదను దగ్గరగా చూడాలనుకున్న తన నిర్ణయం ఎటువెళుతోంది? ఎవరు ఎవర్ని దగ్గరగా చూస్తున్నారు?

''మరి నే వస్తానండి— మీకేమైనా కావాలంటే చెప్పండి...'' ఎప్పుడు వస్తారు? ఏమిస్తారు?

''ఆహా... అదే —రామనాథం లేడు కదా! బజారు నుంచి ఏదైనా.



లక్ష్మణ్‌కు ఒకటే ఆలోచన. శారద నిజంగా అటు వంటిదా! లేక తనని చూసిన తర్వాత ఈ బ్రహ్మచారిగాడిని ఒక ఆట పట్టించాలని అలా చేస్తోందా?

సన్నటి కాళ్ళు, బానకడుపు, పొంగిన ముఖం, సిగరెట్లతో కాలిన పెదాలు, కిళ్ళీతో గారపట్టిన పళ్ళు, ముక్కులేనిదే పొద్దుపోని రామనాథం మీద కోపంతో ఇలా చేస్తోందా?

ఆమె అన్న ఒక్కమాట తేలు కొండిలా పదేపదే లక్ష్మణ్ మనసును కుట్టసాగింది.

'నాకు అందమైన బాడీ అంటే ఇష్టం...'

* * *

ఆ రాత్రి లక్ష్మణ్‌కు సరిగా నిద్ర పట్టలేదు. శారద [illegible] గుర్తు వస్తూ వుంది. [illegible] రెండో—

తెల్లవారి బారెడు ప్రొద్దెక్కింది లేచేసరికి.

'తలుపు తెరిచి అక్కడ చూసిన దృశ్యాన్ని చూసి అదిరిపడ్డాడు.

శారద...

బాక్సర్ స్టూడెంట్లుండే గదిలో నుంచి వస్తూ వుంది.

హెవీవెయిట్ బాక్సర్ దాని ఒక పంచ్ ముఖం మీద ఇచ్చినట్లు అయింది. గబగబా కాలకృత్యాలు అయిన తర్వాత డ్రెస్ వేసుకుని శారద ఇంటికి వెళ్ళాడు. తలుపు తట్టాడు.

శారద తలుపుతీసింది.

'అరె! మీరా!... ఇంత ప్రొద్దున్నే...

మరీ దగ్గరగా వుంది శారద. ఇంత అందంగా వుంటుందని అనుకోలేదు.

కొంచెం అందం కొట్టొచ్చిన



ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు

ట్టు కనపడి క్రమంగా పలచబడిపోతుంది. చూడగా చూడగా—

కొందరి అందం మామూలుగా కనపడి క్రమంగా పదునెక్కుతుంది. చూడగా— చూడగా

నిన్నటికన్న వెయ్యిరెట్లు అందంగా వుంది శారద.

చటుక్కున అన్నాడు లక్ష్మణ్.

మిమ్మల్ని యూనివర్సిటీ కుర్రాళ్ళ గదినుంచి వస్తుంటే చూసాను...

శారద తేలిగ్గా నవ్వి అంది—

ఐదా! వాళ్ళు పట్టుచీరెలు కావాలని అడిగారు.

చీరెల మాటలేదు...

అవి నిన్ననే చూసారు. ఒకటి. సెలెక్ట్ చేసారు... చీర విప్పి చూపించమన్నారు. ప్రొద్దున్నే వెళ్ళి మాపించి వచ్చాను...

శారద మాటల్లోని ధ్వంద్వార్థాయి లక్ష్మణ్ ముఖాన్ని పసుంగొట్టాయి.

శారద దగ్గరగా వచ్చింది.

పట్టుకుని చూడండి... అంది.

అయోమయంగా చూస్తూ అన్నాడు లక్ష్మణ్.

ఏమిటి?...

"పట్టుచీరె...."

"ఏదీ..."

"ఇదే... మంచి ఖరీదైనది... అరుదుగా దొరుకుతుంది. మళ్ళీ మళ్ళీ దొరకదు..." అలా చూస్తారేమిటి... నేను కట్టుకున్నదే. ఫస్ట్‌క్లాస్ పట్టు..."

పట్టు చీరెలంచు చేతిలో పెట్టింది.

లక్ష్మణ్‌లో అణిగివున్న 'ఎట్నా' అగ్నిపర్వతం భళ్ళున పగిలింది.

ఆమె పమిట కొంగు పట్టుకున్నాడు. మెత్తగా, గరగరా చేతికి తగిలింది. అది తన స్వంతం కావాలి. బలంగా లాగాడు. కాలు పట్టు తప్పింది శారదకు. పడిపోతున్న ఆమెను పొదివి పట్టుకున్నాడు.

కన్ను చెదిరింది...

మనసు బెదిరింది... పట్టు వదిలేసాడు లక్ష్మణ్.

ఒళ్ళో పడ్డ శారద లేవలేదు.

లేవండీ... అన్నాడు లక్ష్మణ్. గొంతు వణుకుతూ వుండగా.

"లేవను... నేలేస్తే మీకు ప్రమాదం"

"రామనాథం నా స్నేహితుడు. నాకు మిమ్మల్ని వప్పజెప్పాడు..."

శారద మొహం ఎర్రగా అయింది.

"ఊర్దురా తిరుగుతూ ఊరుకో పెళ్ళాన్ని పెట్టుకుని తిరిగే ఆయన మాట మీకు వేదవాక్యా! అందంగా, శుభ్రంగా వుండే నన్నొదిలి... నాకూ కోరిక వుంది. బలంగా అందంగా వుండే నిన్ను నేను మొదట్లో చూడలేదు. నిన్ననే దగ్గరగా చూసాను..."

"అంటే... రామనాథానికి మీరు ద్రోహం చేస్తారా?.."

"లక్ష్మణ్ నీకు తెలుగు అక్షరాలు వచ్చా?..."

"ఆ... అయినా ఇపుడెందుకు.?"

లక్ష్మణ్‌కు అక్కడనుంచి వెళ్ళాలని లేదు. మెత్తటి శారద స్పర్శ. తియ్యటి కలయిక. కలలో కనపడే అందం. కాని...

కట్టుబాట్లు... మనస్సాక్షి పోరు...

"య ర ల వ'లో... "ర" తర్వాత వచ్చే అక్షరం.

"ల..."లక్ష్మణ్ చెప్పాడు.

శారద నెమ్మదిగా లేచింది. తలుపు గడియ పెట్టింది.

"తర్వాత..."

"వ..."

"ఊ..."

"శ ష స హ... అయినా ఎందుకు..."

ఎదురింట్లో అయిదుమంది కుర్రాళ్ళు... వరుణ్, శశిభూషణ్, షణ్ముగం, సతీష్, హల్‌ధర్, వ,శ, ష, స, హాలు—"

శారద లైటువేసింది.

పట్టుచీరె పట్టుతప్పింది.

బిత్తరపోయి చూశాడు లక్ష్మణ్.

శరీరమంతా ఒకేరంగు ఎవరికీ వుండదు. ఎండకీ, వానకీ ఎక్స్‌పోజ్ అయి రంగు మారుతుంది ముఖానికి.

శారద శరీరం సూర్యుడు చూసి వుండడు. ఇప్పుడు ఇద్దరు చూస్తున్నారు.

పగలే వెలుగుతున్న ఎలెక్ట్రిక్ దీపం! రెండు లక్ష్మణ్!!

క్షణం క్షణం మైల్డ్ ఎలెక్ట్రిక్ షాక్ తింటున్న లక్ష్మణ్!!

"వ" కన్న ముందున్న అక్షరం.

"ల" గుటకలు మింగుతూ అన్నాడు లక్ష్మణ్—

వంటిమున్న జాకెట్టు తీసి అవతల పారేసింది.

"ల అంటె లక్ష్మణ్ అంటే నువ్వు—

"ల కన్న ముందు అక్షరం..."

"ర అంటే రామనాథమా... శారద చేస్తున్న పని తన్మయంతో చూస్తూ అన్నాడు లక్ష్మణ్.

"ర తర్వాత ఛాన్స్ నీది అంటే లక్ష్మణ్‌ది.."

మనసు వశం తప్పుతోంది లక్ష్మణ్‌కు. బలహీనంగా వస్తున్న అతని మాట విని నవ్వుకుంది శారద.

ఆంధ్రభూమి
సచిత్రవారపత్రిక

# సెంటర్ సెన్సేషన్

## కథల పోటీ

మామూలుగా రచయితలు రచయిత్రులు ఎందుకో సెంటర్ సెన్సేషన్ కథలు రాయడంపై వున్న ఇంటరెస్టు మామూలు కథలపై చూపించరు.

ఒక రచయిత్రిని అడిగితే— 'ఎక్కువమంది చదువుతారు గనక' అన్నారు. మరో రచయిత అన్నారు— 'తొందరగా పబ్లిష్ అవుతుంది గనక' అని!

ఈ ఉత్సాహాన్ని దృష్టిలో వుంచుకుని ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక 'సెంటర్ సెన్సేషన్' కథల పోటీ ఏర్పాటుచేస్తోందని చెప్పడానికి సంతోషిస్తున్నాము.

### బహుమతుల వివరాలు

- ఏవన్ సూపర్ సెన్సేషన్ కథకి రు.3000
- సూపర్ సెన్సేషన్ కథకి రు. 2500
- సెన్సేషన్ కథకి రు. 2000
- మరో మూడు కథలకి (ఒక్కొక్కటి) రు.1000


మామూలుగా సెలెక్ట్ అయిన కథలు వారం వారం ఆంధ్రభూమిలో సెంటర్ సెన్సేషన్ కథలుగా పబ్లిష్ అవుతాయి.

పోటీ కథలు చేరవలసిన ఆఖరుతేది నవంబర్ 30

### పోటీకి నియమనిబంధనలు

- కథలు ఆరు అరఠావులకు మించరాదు. అరఠావు అంటే ఎక్సర్‌సైజు నోట్‌బుక్ సైజుకి రెట్టింపు.
- శృంగారం శ్రుతిమించకూడదు.
- చదువుతున్నపుడు అశ్లీలతగాని, అసభ్యతగాని కన్పించకూడదు.
- కాగితానికి ఒకవైపునే పెన్‌తోగాని, బాల్‌పెన్‌తోగాని రాయాలి.
- రచనలు సొంతమైవుండాలి. అనువాదాలు, అనుసరణలు పనికిరావు.
- పోటీకి పంపే రచనమీద, కవరు మీద 'సెంటర్ సెన్సేషన్ కథల పోటీకి' అని స్పష్టంగా రాయాలి.
- ప్రచురణకు స్వీకరించని కథలు తిప్పిపంపాలంటే తగిన స్టాంపులు అంటించిన కవరు తప్పనిసరిగా జతచేయాలి.
- కథల ఎంపిక విషయంలో తుది నిర్ణయం ఎడిటర్‌దే. దీనిపై ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశంలేదు.
- కథ ఎవరి తమ సొంతమేననీ, ప్రచురణ, ప్రసారం కాలేదని హామీ వుండాలి.
- కథ బాగున్నా పై నియమనిబంధనలు పాటించకపోతే పోటీకి పరిశీలించడం జరగదు.

కథలు ఎడిటర్, ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక, 36, సరోజినిదేవిరోడ్డు, సికింద్రాబాద్—500 003 అనే చిరునామాకు పంపాలి.



పైటలు

"ఇక్కడున్న ఆడవాళ్ళందరూ నిన్ను చూడంగానే అలా పైటలు సర్దుకుంటున్నారేంటి?"

"వీళ్ళందరికీ నేనే జాకెట్లు కుడతాలే"

—ఎ.రవీంద్రకుమార్ (వైజాగ్)

"లక్ష్మణ్ నువ్వు వెళ్ళలేవు. ఇప్పుడు నేను అరిచానంటే ఆ వ, శ,ష,స, హ గాళ్ళు వచ్చేస్తారు. నిన్ను బాదేస్తారు..." బ్లాక్‌మెయిల్—!

లక్ష్మణ్‌కు గుర్తుకువచ్చింది. హోలీఫీల్డ్, కూపర్, మహమ్మదాలీ, టైసన్, బ్రాడే— భయం వేసింది, ఆ బాక్సర్లను తలచుకుని.

లక్ష్మణ్ ఒక్కడుగు ముందుకు వేసాడు. శారద పదంగుళాల దూరంలో వుంది.

భయం లేకపోయినా ఆ ఒక్కడుగు వేసి వుండేవాడు. ఆమె మీద చెయ్యివేసాడు. వళ్ళు జిగేల్మంది.

వేళ్ళతో తడిమాడు కళ్ళు మూసుకుని.

"పట్టుచీర ఏదీ—"

"అది లేదు" శారద అంది.

"తర్వాత... ఏమిటి?" అయోమయంగా అన్నాడు లక్ష్మణ్.

అరగంట గడిచిపోయింది. తడిసిన శరీరాల్ని ఫ్యానుకింద ఆరబెట్టుకుంటూ ఇద్దరు ఒక్కసారే అన్నారు "ఎంత గొప్ప అనుభవం..."

"మరి ఆ వరుణ్— సతీష్.."

"వాళ్ళ సంగతెందుకు? నేను నిన్ను పెళ్ళి చేసుకుంటాను—" అంది శారద.

నవ్వుతూ అన్నాడు లక్ష్మణ్ "మరి నేను మొహం మొత్తితే"

"నిన్ను వదిలి వాళ్ళని చేసుకుంటాను. పెళ్ళిళ్ళు. విడాకులూ, ఇప్పుడు తేలికే కదా—"

లక్ష్మణ్ ఉలిక్కిపడి చూసాడు. కలల అలలనుండి వడ్డున పడ్డాడు. దూరంగా శారద పట్టుచీరెల మూట విప్పుతోంది.

"మీకుకావలసినవి తీసుకోండి. ముందు ముందు అవసరమవుతాయి కదా..."

కాఫీ గొంతులో ఇంకో పొరలో పోయినట్టుంది. దగ్గుతూ అన్నాడు లక్ష్మణ్ "మళ్ళీ సాయంత్రం వస్తా" అని.

**వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్★**

## స్పోర్ట్స్ క్విజ్

### 1వ వారం ఫలితం

లక్కీ విజేతలు:

మొదటి బహుమతి: పి.ఎస్.చారి (హైదరాబాద్)

రెండవ బహుమతి: వి.వి. లక్ష్మి (విజయవాడ)

మూడవ బహుమతి: బి.చంద్రశేఖర్ (విశాఖపట్నం)

సొల్యూషన్ 1 నుంచి 9 వరకు ఎ,సి, బి, ఎ, ఎ, బి, సి, సి, ఎ (10) ఆలెన్ డొనాల్డ్

### 2వ వారం ఫలితం

లక్కీ విజేతలు:

మొదటి బహుమతి: ఆర్. సుదర్శన్ (నిజామాబాద్)

రెండవ బహుమతి: కె.రాజేష్ (హైదరాబాద్)

మూడవ బహుమతి: ఎం.బిందు (కాకినాడ)

సొల్యూషన్: 1 నుండి 9 వరకు— బి, ఎ, సి, ఎ, సి, సి, సి, సి, సి (10) గ్రాదిమొలా సబాటిని

### 3వ వారం ఫలితం వచ్చే వారం